# ప్రజలకు చేరువలో సహకార వ్యవస్థ

## ● అధికారులకు మంత్రి బొజ్జల ఆదేశం

## ● రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



కమిషనర్ కార్యాలయం వద్ద మంత్రి గోపాల కృష్ణారెడ్డి

**(ఆంధ్రజ్యోతి-గుంటూరు):** సహకార వ్యవస్థను ప్రజలకు అందబాటులో ఉంచాలని ఆ శాఖ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అన్నారు. శ్యామలానగర్‌లోని సహకార శాఖ రాష్ట్ర కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహకార శాఖ ఉన్నతాధికారులతో వివిధ అంశాలను సమీక్షించారు. మంత్రి బొజ్జల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సహకార రంగం పటిష్ఠంగా ఉంటే పేదలకు మేలు జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకి రణాలిచ్చే ఈ వ్యవస్థను కాపాడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సహకార సంస్థల్లో సకాలంలో ఆడిట్ పూర్తి చేయాలన్నారు. సహకార శాఖ కార్యాలయాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామన్నారు. నవ్యాంధ్రలోని 13 జిల్లాలకు గుంటూరు కేంద్రంగా రాష్ట్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి నిర్వహించిన సమీక్షలో స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్ట్రార్లు వీరాచారి, సాయి కృష్ణుడు, డీఆర్‌లు అనిల్‌కుమార్, నాగశ్రీనివాస్, నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని, ఉద్యోగుల చాంబర్లను మంత్రి పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి Tue, 26 July 2016
epaper.andhrajyothy.com/c/11994074